REGD. NO. A 40 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 24 -6- 60

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 26

## తెలుగులో ప్రారంభమై, ఉర్దూలోకి దిగి, ఇంగ్లీషులో కొనసాగిన గవర్నరు ప్రసంగం!

ఆంధ్రప్రదేశ్ శాసన సభల సంయుక్త సమావేశంలో గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ తన ఉపన్యాసాన్ని మొదట తెలుగులో ప్రారంభించారు; తెలుగులో తప్పుడుకొని చదువవలసి వస్తుందని ఉర్దూలోకి దిగారు; ఉర్దూ సభ్యులలో ఎక్కువమందికి అర్థంగాదు కాబట్టి కడకు ఇంగ్లీషులో కొనసాగించారు!

శాసన సభల ప్రారంభ సమావేశంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారుగూడా పాల్గొన్నారు.

# సెలక్టుకమిటీ మార్పులతో భూపరిమితుల బిల్లు

# పెన్న డెల్టాక్రింద గరిష్ఠ పరిమితి షుమారు 36 ఎకరాలు

—o—

## పశుపెంపక భూములకు మినహాయింపు, బీళ్లకు వర్తింపు: స్త్రీధనానికి మినహాయింపు లేదు!

సెలక్టుకమిటీ పరిశీలన పూర్తయిన భూ గరిష్ఠ పరిమితుల బిల్లు శాసన సభలో ప్రవేశపెట్టబడింది. ఆదాయాన్నిబట్టిగాక, విస్తీర్ణాన్నిబట్టి పరిమితి నిర్ణయించడం సెలక్టుకమిటీ జేసిన ముఖ్యమైన మార్పు. దీనినిబట్టి పెన్నడెల్టాక్రింద గరిష్ఠ పరిమితి 36 ఎకరాలుగా వుండవచ్చు. పశువులబీళ్లకు అదనపు భూమి కేటాయింపేగాక, పశుగణాభివృద్ధికి సంబంధించిన భూములకు మినహాయింపు యివ్వబడింది. స్త్రీ ధనాన్నిమాత్రం మినహాయించలేదు. అసలు బిల్లులో కంటె అనేక రకాల భూములకు సెలక్టుకమిటీ మినహాయింపులిచ్చింది. పరిహార నిర్ణయంలో కొంత మార్పుజేసింది. ఆర్. డి. ఓ. లకు విశేషాధికారాలివ్వబడి, వారి నిర్ణయంపై కలెక్టరుకు అప్పీలు, దానిపై హైకోర్టుకు రివిజన్ అవకాశం కలుగజేయబడింది.

సెలక్టుకమిటీ మార్పులతో బయటబడిన భూ పరిమితుల బిల్లు ముఖ్యాంశాలను దిగువ యిస్తున్నాము.

సెలక్టుకమిటీ పరిశీలనానంతరం, ఆంధ్ర భూపరిమితుల నిర్ణయం బిల్లు ను, రివిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు 23 తేది శాసనసభలో ప్రవేశపెట్టారు. 1959 ఆగస్టు 18 తేది శ్రీ కళా వెంకట్రావుగారు ప్రప్రథమంగా ప్రవేశపెట్టిన బిల్లులో రూ 5400 ల ఆదాయంవచ్చే భూమి గరిష్ఠ పరిమితిగా నిర్ణయింపబడినది. కాని సెలక్టకమిటీ ఆదాయాన్నిబట్టి గాకుండా, విస్తీర్ణాన్నిబట్టి పరిమితి నిర్ణయించింది. బిల్లు స్వరూపంలో జరిగిన ప్రధానమైన మార్పు యిది.

### భూముల రకాలు

పరిమితుల నిర్ణయంకొరకు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని భూమి 8 రకాలుగా విభజింపబడింది.

ఏ-తరగతిక్రింద 6 ఎకరాలు; బి-క్రింద 8 ఎకరాలు; సి-క్రింద 10 ఎకరాలు; డి-క్రింద 12 ఎకరాలు; ఇ-క్రింద 24 ఎకరాలు; ఎఫ్-క్రింద 36 ఎకరాలు; జి-క్రింద 48 ఎకరాలు; హెచ్-క్రింద 72 ఎకరాలు కుటుంబ కమతంగా నిర్ణయించబడింది. దీనికి 4½ రెట్లు గరిష్ఠ పరిమితిగా పరిగణింపబడుతుంది.

తరంతస్తులనుబట్టి మొదటి ఐదుతరగతులు (ఏ మొదలు ఇ వరకు) మాగాణి క్రింద; చివరి మూడుతరగతులు మెట్టభూముల క్రింద విభజింపబడినవి.

ఉదాహరణకు గోదావరి, కృష్ణాడెల్టాలక్రింద గరిష్ఠ పరిమితి 27 ఎకరాలు; పెన్న డెల్టాక్రింద 36 ఎకరాలు వుండవచ్చు.

### మినహాయింపులు

ప్రభుత్వభూములు; దేవాదాయ మరి ధర్మ విద్యాసంస్థల భూములు; ప్రభుత్వామోదం పొందిన సహకార వ్యవసాయపు భూములు; సహకార సంస్థలక్రిందవున్న భూములు; ఫల వృక్షములతోటలు; కాఫీ,టీ,రబ్బరుతోటలు; పశుపోషణ, పాడిపరిశ్రమ,వున్ని పరిశ్రమకొరకు ప్రత్యేకింపబడిన భూములు; చక్కెరఫ్యాక్టరీల క్రిందవుండు చెఱకుతోటలు; ఒకేచోట వుండి, శాశ్వత భవనాలతో, పెద్దపెట్టుబడితో సమర్థవంతంగా వ్యవసాయం చేయబడుతూ, రివిన్యూ డివిజనల్ ఆఫీసరు అభిప్రాయంలో దానిని చీలుకున్నందువల్ల వుత్పత్తి దెబ్బతింటుందంటే, అలాంటి భూములు; మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్నందుకు బహుమతిగా యివ్వబడిన భూములు బిల్లునుండి మినహాయించ బడినవి.

### పశువుల బీళ్లు

గరిష్ఠపరిమితిగా నిర్ణయమయ్యే భూమిలో మూడవవంతు పశువుల బీడుక్రింద అదనంగా వుంచుకోవచ్చు; లేక సేకరించు కోవచ్చు. అంతేగాని నెల్లూరు జిల్లా రైతాంగం కోరినట్లు పశువులబీళ్లు పరిమితుల నుండి పూర్తిగా మినహాయించటం జరుగలేదు.

### కుటుంబమంటే

ఐయిదుగురు సభ్యులుగల కుటుంబానికి, కుటుంబకమతానికి 4½ రెట్ల భూమి గరిష్ఠ పరిమితిగా వుంటుంది. కుటుంబసభ్యులు ఐదుమందికి మించినప్పుడు, అదనపు సభ్యులొక్కొక్కరికి ఒక్కొక్క కుటుంబకమతం భూమి అదనంగా అనుమతింప బడుతుంది.

కుటుంబమంటే ఏమిటో యీ బిల్లులో నిర్వచించబడింది. హిందూ లా ప్రకారం ఒక కుటుంబ ఆస్తి విభాగమైనప్పుడు అందులో భాగానికి హక్కుగల వ్యక్తులతో గూడిన కుటుంబం హిందూ సమష్టి కుటుంబంగా పరిగణింప బడుతుంది. ఇతరుల విషయంలో ఆచారప్రకారంగాని, సాంప్రదాయం ప్రకారంగాని ఒక గ్రూపుగాగాని, యూనిట్ గాగాని వుంటూ, ఆస్తిలో సమష్టి హక్కుకలిగిన సభ్యులుగూడ కుటుంబంక్రిందనే పరిగణింప బడుతారు.

హిందూ సమష్టి కుటుంబంలో కూతుళ్లు సభ్యులుగా పరిగణించబడరు.

ఈపాటికే పై గరిష్ఠపరిమితులకు అనుగుణ్యంగా ఆస్తిని పంపకం జేసుకొని వుంటే యీ బిల్లు వర్తించదు.

### స్త్రీ ధనం

హిందూ లా ప్రకారం ఒక హిందూ స్త్రీకి స్త్రీధనం ఆస్తిక్రిందవున్న భూమి స్త్రీ ధనం భూమిగా నిర్వచించబడింది.

కాని పరిమితినుండి స్త్రీ ధనానికి బిల్లులో ఎలాంటి మినహాయింపులేదు.

### పరిహారం

పరిమితికి మించివున్న మొదటి 4½ రెట్ల కుటుంబ కమతం భూమికి ఆ భూమి మొత్తం ఆదాయానికి 5 రెట్లు; తర్వాతి 4½ కుటుంబ కమతాలకు ఆదాయానికి 4 రెట్లు; తర్వాత ఎంతవుండినా ఆదాయానికి 3 రెట్లు పరిహారం లెక్కగట్టి చెల్లించబడుతుంది.

ఆదాయనిర్ణయం, భూమితీసుకోడానికి ముందు మూడేళ్ళలో దాని ఆదాయం సరాసరి లెక్క జేయబడుతుంది. పశువుల బీళ్ళకు సంబంధించి ఆదాయాన్ని నిర్ణయించడంలో, అలాంటి భూములలో పెట్టబడే పైరువల్ల వచ్చే ఆదాయాన్ని, ఆ భూములలో వచ్చే ఆదాయంగా పరిగణింపబడుతుంది.

పరిహారం ధనం గాగాని, బాండ్లరూపంలో గాని; లేక కొంతధనం, కొంత బాండ్లుగా గాని చెల్లించబడుతుంది.

### హైకోర్టుకు అప్పీలు

కలెక్టరు నిర్ణయంపై హైకోర్టుకు అప్పీలు జేసుకునే అవకాశం కల్పిస్తూ, సెలక్టకమిటీ యీ బిల్లులో క్రొత్తగా ఒక సూత్రాన్ని చేర్చింది.

—తరువ 7 వ పేజీలో

### ::: నిర్మల :::

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | పౌను 1-కి | రూ. 3—50 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | ,, | రూ. 3—25 |
| హోటల్ బ్లెండెడ్ | ,, | రూ. 3—25 |
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 13—00 |

వేయించిన కాఫీగింజలు - పచ్చి కాఫీగింజలు - అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు - సరసమైన ధరలకు దొరకును.

* వ్యాపారస్తులకు మంచి కమీషన్ ఇవ్వబడును *

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు టెలిఫోన్ :: 280 నెల్లూరు



# బ్రాంచిపోస్టుమాస్టరు, స్టాంపువెండరు ఉద్యోగాలు గ్రామాధికార్లకివ్వాలె!

—0—

## రాపూరుతాలూకా సమావేశం విజ్ఞప్తి

రాపూరుతాలూకా గ్రామాధికార్ల సమావేశం 5 తేది పాదలకూరులో శ్రీ బోయిళ్ళ పెంచలనరసారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

గ్రామాధికార్లు మైకా మైనింగుపనులు జరుపరాదనే ప్రభుత్వ ఉత్తర్వును రద్దు పరచవలసిందని; గ్రామాధికార్లుగాని, గ్రామ నౌకర్లుగాని తాలూకాఫీసుకు హాజరైనప్పుడు ప్రయాణబత్తాలను ఆర్. డి. ఓ. గారు గాకుండా తాసిల్దారుగారే ఎప్పటికప్పుడు మంజూరు చేయునట్లు ఉత్తరువును సవరించవలసిందని; బ్రాంచి పోస్టుమాస్టర్లుగా, స్టాంపు వెండర్లుగా గ్రామాధికార్లనే నియమించాలని; గ్రామాధికార్లకిచ్చు వైద్యసహాయం విషయంలో జిల్లాడాక్టరు సర్టిఫికేటుపొందడం కష్టంగాన, స్థానిక డాక్టరు మందుబిల్లుల ననుసరించి సహాయంపొందునట్లు ఉత్తరువును సవరించవలసిందని; రాపూరు తాలూకాఫీసు ఆవరణమునకు నెలుకల ఖాళీగావుండు ప్రదేశమును, గ్రామాధికార్ల వసతిగృహనిర్మాణానికి, తాలూకాసంఘ అధ్యక్షుని పేర పట్టా యివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ; వసతిగృహ నిర్మాణానికి తాలూకాలోని ప్రతిగ్రామాధికారి ఒక నెలజీతము, 1369 ఫసలీ జమాబందిబత్తాలు విరాళంగా యివ్వవలసిందని విజ్ఞప్తిచేస్తూ; గవర్నమెంటులో కలుపుకోబడిన కోటిత్రియం గ్రామాలలో గ్రామనౌకర్లు శేనితోట్ల నియమించవలసిందని; గ్రామాధికార్లకు సర్వీస్ స్టాంపులు సరఫరా చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడినవి.

నూతన సంవత్సరానికి తాలూకాసంఘానికి శ్రీ బోయిళ్ళ పెంచలనరసారెడ్డిగారిని అధ్యక్షులుగ; శ్రీ నాతలపాటి శంకరయ్యనాయుడుగారిని ఉపాధ్యక్షులుగ; శ్రీ పెనుబల్లి వీరరాఘవయ్యగారిని ప్రధాన కార్యదర్శిగా; శ్రీయుతులు గిద్దలూరు వెంకటరమణయ్య, కలివె శంకరయ్యగార్లను సంయుక్త కార్యదర్శులుగ; ఫిర్కాకు యిరువురువంతున కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడ్డారు.

ఈసమావేశంలో 57 మంది గ్రామాధికార్లు పాల్గొన్నారు. —ఓ. వి.

—మిగత 11 వ పేజీలో

## మల్లాంకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నాయుడుపేట పంచాయతీ సమితిలో వివాదస్పదమైన సమస్యగా వుండిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మల్లాంలోనే నెలకొల్పుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది. సమితి దొరవారిసత్రంలో నెలకొల్పవలసిందిగా తీర్మానించి వుండినది. అయితే జిల్లా అధికార్లందరూ మల్లాంకే సిఫారసు చేసినట్లున్నది.

## కుటుంబ నియంత్రణం

### —వరిగొండలో సదస్సు

జిల్లా కుటుంబ నియంత్రణ సంఘ ఆధ్వర్యంలో, తోటపల్లిగూడూరు పంచాయతీ సమితిలో చేరిన వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, కుటుంబ నియంత్రణ సదస్సు 14 తేదినుండి 16 తేదివరకు జరిగింది. కలెక్టరు శ్రీ శేన్ ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, నెల్లూరు అమెరికన్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ బార్ గారలు కుటుంబ నియంత్రణ అవసరాన్నిగూర్చి ఉపన్యసించారు. సమావేశానికి జిల్లా అధికార్లు, పెద్దలు అనేకులు వచ్చారు.

రెండవరోజు జిల్లా మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టరు ఏ. శ్రీనివాసులు, శాసనమండలి సభ్యులు డాక్టరు యం. వి. కృష్ణారెడ్డి, డాక్టరు కౌసల్యగారలు, కుటుంబ నియంత్రణంలో వివిధ పద్ధతులు, మన

—మిగత 11 వ పేజీలో

# మడమనూరులో ఘోరమైన అగ్నిప్రమాదం!

# లక్షాయాభైవేలు నష్టం: నూరు కుటుంబాలు నిరాశ్రయం!

—0—

## కోవూరు, నెల్లూరు వగైరా చోట్లగూడా ప్రమాదాలు

నెల్లూరుతాలూకా మడమనూరులో 19 తేది మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించి, రైతులు, కర్మకారులు, చాకలి, మంగలి వగైరాలకు సంబంధించిన 184 పూరియిండ్లు బూడిదైపోయి, నూరుకుటుంబాలు నిరాశ్రయమైనవి.

92 పుట్ల మొలగొలుకు ధాన్యం, కాయధాన్యాలు, మిరపకాయలు వగైరాలు, కొంత కరెన్సీ కాలిపోయిందని, ఒకఆవుదూడ, అసంఖ్యాకంగా కోళ్లు సజీవంగా దగ్ధమైపోయినవని, నష్టం 1 లక్ష 50 వేల రూపాయలకు పైగా వుంటుందని తెలుస్తున్నది. ఈగ్రామం చాకళ్లు గూడూరుఉద్యోగం చేస్తారని, అందువల్ల గుడ్డలనష్టంగూడా ఎక్కువగా వుంటుందని అంటున్నారు. 47 గడ్డివాములుగూడా కాలిపోయినవి.

యం. కృష్ణమూర్తిగారి ఆధ్వర్యంలో గూడూరు అగ్నిమాపకదళము, శ్రీ డి. నరసింహంగారి ఆధ్వర్యంలో నెల్లూరు అగ్నిమాపకదళంవారు ఒకరాత్రి పగలు అవిరామంగాపనిచేసి నిప్పునార్పగలిగారని తెలుస్తున్నది.

ప్రమాదానికి కారణం ఒకవుస్మాదని చెప్పయని అంటున్నారు.

కలెక్టరు, ఆర్. డి. ఓ., నెల్లూరు తాసిల్దారు, డిప్టీ తాసిల్దారు గారలువచ్చి, అగ్నిప్రమాదబాధితులను పరామర్శించి సహాయ కార్యక్రమాలకు పూనుకున్నారని తెలుస్తు

—మిగత 11 వ పేజీలో

## పి.బి.యన్. కళాశాల-నిడుబ్రోలు

### 1960 పరీక్షా ఫలితములు

| | | | | |
|---|---|---|---|---|
| ప్రాత బి. ఏ. | 1-వ భాగము: | ఇంగ్లీషు 73% | క్లాసులు 1 | (ద్వితీయశ్రేణి) |
| | 2-వ భాగము: | తెలుగు 60% | క్లాసులు 1 | ,, |
| | 3-వ భాగము | హిస్టరిమెయిను 100% | క్లాసులు | |
| | ,, | ఎకనిమిక్సుమెయిను 91% | ,, 2 | ,, |
| క్రొత్త బి. ఏ. | 1-వ భాగము: | — 50% | ,, 1 | ,, |
| బి. ఎస్. సి. | ,, | — 50% | ,, 1 | ,, |
| ప్రి యూనివర్సిటి | | — 40% | ,, 6 / ,, 11 | ప్రథమశ్రేణి / ద్వి॥ శ్రేణి |

ఈ కళాశాల 15—6—60 తేదిన మరల తెరువబడినది.

బి. ఎ., బి. యస్. సి., బి. కాం., ప్రి యూనివర్సిటీలలో అన్ని విషయములును బోధింపబడును. హాస్టలు, ఎన్. సి. సి. సోషల్ సర్వీస్ మున్నగు సౌకర్యములు కలవు. పేదవిద్యార్థులకు సహాయనిధి యేర్పరుపబడినది. అందులకై నెల్లూరు వాస్తవ్యులు 'దానకళాప్రపూర్ణ' శ్రీ చెక్కావరపు రామిరెడ్డిగారు రూ. 5200/- లు భూరివిరాళ మొసంగినారు. యూనివర్సిటీ పరీక్షలలో ఈ కళాశాలనుండి ప్రథములుగా ఉత్తీర్ణులగు వారికి 'విద్యాపోషక' శ్రీ పాములపాటి బుచ్చినాయుడు గారి స్వర్ణపతకములును ఏటేట బహూకరింపబడును. కళాశాలలో ప్రవేశము కోరువిద్యార్థులు వెంటనే దరఖాస్తులు పెట్టుకొనవలెను. దరఖాస్తుఫారములు కాలేజిఆఫీసులో లభించును.

—జి. వి. సుబ్బరామయ్య - ప్రిన్సిపాల్.

## గూడూరు, సూళ్లూరుపేటతాలూకాలను క్షామప్రాంతంగా ప్రకటించాలె!

### —శాసనసభ్యుని నివేదిక

గూడూరు శాసనసభ్యుడు శ్రీ నెల్లేటి గోపాలకృష్ణారెడ్డిగారు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారికి హైదరాబాదులో ఒక నివేదిక సమర్పిస్తూ, రెండేళ్లక్రితం జలప్రళయంలో చితికిపోయిన సూళ్లూరుపేట, గూడూరుతాలూకాలు ఈఏడు అనావృష్టితో క్షామబాధతో సతమతమవుతున్నవని, కావున ఆరెండుతాలూకాలను తక్షణం క్షామప్రాంతంక్రింద ప్రకటించి, తక్కావిబుణాల వసూళ్ళనాపి, క్షామసహాయ కార్యక్రమాలను యథావిధిగా సాగించుటకు వారికి అవ్వగిచ్చుటకు గ్రాంట్లు మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

పరిశీలనజరిగి నిర్మాణానికి సిద్ధంగావున్న మల్లాం, తూపిలి చెరువులు, మంద్రికాల్వ, పాముకాల్వపారికెట్టు పనులను ప్రారంభించవలసిందని; నిరుపయోగంగా సముద్రానికి చేరుతున్న కంబకేరు, స్వర్ణముఖ, చల్లకాల్వ, మామిడి, పాములకాల్వలు, కాళంగనదినీటిని

—మిగత 11 వ పేజీలో

## ఇదీ లోకవృత్తం

(3 వ పేజీతరువాయి)

హానానికి చేసి, కొంత పరిస్థితిని అనుకూలంగా చేసుకొని, ఎలాటి కష్టాన్ని వంగదీసుకు రావ డమే రష్యా లక్ష్యం. అందువల్ల గతంలోకి మరింత అధికం కారాదు.

ఈ అమెరికా వ్యవహారమేమిటి? ఇరిని విషయాలలో ముందు వెనుకలన్నీ ఆలోచించి కచ్చితంగా అడుగు వెయ్యవలెననే వాంఛగలిగిన, అమెరికా సాహసించలేకున్నది. కాని, ఇది సాహసానికి సమయం. ఎదటివారు ఎన్ని విధాల తమకు క్రోధం తెప్పించే కార్యాలు చేసినా, వాటిని లక్ష్యంచేయక, తప్పటడుగు వేయక, కట్టుస్వతంత్రదేశాలకు అభయ మీయవలెను.

రష్యా, చైనాలు ప్రపంచాన్ని బెదిరించ గలవు. అట్టి ప్రపంచపు స్వాతంత్ర్యం, శాంతి ... అమెరికా వలన సంరక్షింపగలవనే నమ్మకం వుంచాలెను. తన నైపుణ్యం చూపి తే నేగాని తన ఆధిక్యం దొరకదనే అభిప్రాయాన్ని అమెరికా దూరంచేయవలెను.

[illegible]

WANTED:- A sales manager aged below 30 to work on salary and commission basis. He should have good knowledge of English and should deposit Rs. 500/-
Apply:- Box No. 114
Zamin Ryot, Nellore.

### ప్రకటన

యావన్మందికి తెలియజేయడమేమనగా:- నెల్లూరు ... [illegible] ... 24-6-60 తేదీ లోగా ... [illegible] ... రూ. 4300/- ... రూ. 200/- ... [illegible] ... వారికి హక్కులు సంక్రమించవు.

—చిట్టేటి జయరామయ్య.

[illegible]

**WANTED**

*

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో ఉద్యోగములకుగాను ఈ క్రింది అర్హతలుగలవారు కావలయును.

(1) B.A., (Econ.) లేక B.Com. ప్యాసు ఆయినవారికి జీతము రూ. 100-5-150 లు.

(2) B. A., B. L., or L. L. B., ప్యాసు ఆయినవారికి జీతము రూ. 150-5-250 లు.

బ్యాంకి ఉద్యోగ విధుల ననుసరించి ఆలవెన్సులు ఇవ్వబడును. దరఖాస్తుదార్లు 30 సం||ల వయస్సు మించి వుండరాదు. దరఖాస్తులు 2-7-60 తేది సా|| 3 గం|| లోపల బ్యాంకికి చేరవలెను. ... [illegible] ... బ్యాంకిలో తెల్సుకొనవచ్చును.

నెల్లూరు, 22.6.60 — వై. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి.

## శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ రామేశ్వర యాత్ర - 47 క్షేత్రములు - రూ. 125/- లు.

రెండుపూటలు బ్రాహ్మణభోజనము - రిక్షాబండి - గుర్రంబండి చార్జీలతో సహా.

4-7-60 తేది శుభదినమందు యాత్ర ప్రారంభించబడును.

నెల్లూరుజిల్లా, పొతుఆములూరు రాజశ్రీ రావిళ్ల రామలింగయ్యనాయుడుగారు, ఆత్మకూరు వైద్యరాజభిషక్ డాక్టరు పి. సుబ్బరామయ్యగారు ఇంకా అనేకమంది యాత్రికసోదరులు యిదివరలో మాకు యోగ్యతాపత్రములను పంపి బహుమానపత్రికములను బహూకరించినారు. వివరములకు:-

—కె. యస్. చౌదరి, బి. ఏ. - తిరుపతి - చిత్తూరుజిల్లా.

## పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

### డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోను నెం. 71354 లు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును

## గొప్ప పోటీకుస్తీలు

**26-6-60** ఆదివారం సా|| **6-30** గం||కు

నెల్లూరు బృందావనంలో - [illegible]

కోడి రామమూర్తి కుస్తీ స్టేడియంలో

శ్రీ హైదాగర్ మహబూబ్‌ఖాన్ (ఛైర్మన్ నెల్లూరుమున్సిపాల్టీ) గారిచే ప్రారంభించబడును.

1-వ కుస్తీ: ఆర్. మునుస్వామి పహిల్వాన్ (నెల్లూరు)
ఆశారామ్ పహిల్వాన్ (బెంగుళూరు)

2-వ కుస్తీ: లక్ష్మణరెడ్డి పహిల్వాన్ (కొల్హాపూర్)
నాగ మల్లయ్య పహిల్వాన్ (నంద్యాల)

3-వ కుస్తీ: గంగాధరరావు పహిల్వాన్ (విజయవాడ)
అహమద్‌ఖాన్ పహిల్వాన్ (హైదరాబాదు)

4-వ కుస్తీ: బాషామోదీన్ పహిల్వాన్ } నెల్లూరు
సుబ్బారావు పహిల్వాన్

రేట్లువివరం:- కుర్చీ 1-8-0; బెంచి 1-0-0; నేల 0

— ఆర్గనైజర్ : యస్. వ

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore